జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
శనివారం 23 నవంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఆర్మూర్ నారాయణ పాఠశాల విద్యార్థి ఎంపిక



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో :** ఈ నెల 23 నుండి 25 వరకు మెదక్ జిల్లాలోని మాసాయిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న 9వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ బాలుర ఛాంపియన్ షిప్ కు ఆర్మూర్ నారాయణ హై స్కూల్ విద్యార్థి రీషీ అత్రేయ ఎంపికైనట్లు పాఠశాల పీఈటీలు మోహన్,మీనా తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని తెలంగాణ నారాయణ పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి, నిజామాబాద్ జోన్ ఏజీఎం,శివాజీ, ప్రిన్సిపల్ రజనీ కుమారి,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## 3.5 లక్షల మెట్రిక్ టన్నుల..

# ధాన్యం సేకరణ పూర్తి



- రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
- నందిపేట, డొంకేశ్వర్ లో కొనుగోలు కేంద్రాలు పరిశీలన



**ప్రజాజ్యోతి , నిజామాబాద్ బ్యూరో :** ఖరీఫ్ -2024 సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాలు ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. డిసెంబర్ మొదటి వారం లోపు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నందిపేట మండల కేంద్రంతో పాటు డొంకేశ్వర్ గ్రామంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. కేంద్రాలలో మౌలిక సదుపాయాలను, రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. కాంటా సందర్భంగా ఒక్కో బస్తాలో ఎంత ధాన్యం తూకం చేస్తున్నారు, బస్తాలపై కొనుగోలు కేంద్రం వివరాలు, ధాన్యం రకం తదితర వివరాలను పొందుపరుస్తున్నారా లేదా అన్నది గమనించారు. రైస్ మిల్లుల వద్ద తరుగు పేరిట ఏమైనా కోతలు విధిస్తున్నారా అని ఆరా తీయగా, ఈ సీజన్లో ఇప్పటివరకు ఎక్కడ కూడా ఎలాంటి కోతలు అమలు చేయడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రవాణా పరంగా కూడా ఎలాంటి ఇబ్బందులు లేవని, ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ సజావుగానే జరుగుతోందని సంతృప్తి వెలిబుచ్చారు. కొనుగోలు కేంద్రాలు వద్ద రైతులు నిరీక్షించకుండా క్రమపద్ధతిలో ధాన్యం బస్తాలను తూకం జరిపించాలని, వెంటదివెంట ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. సన్న ధాన్యానికి సంబంధించి సంపూర్ణ వంటి రకాలను సైతం మండల వ్యవసాయ అధికారి ధృవీకరణతో ఫైన్ వెరైటీ కింద కొనుగోలు చేయవచ్చని సూచించారు. జిల్లాలో ఈసారి 670 పైచిలుకు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతంగా జరిపిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించామన్నారు. నిర్ణీత గడువులోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరుపు తున్నామని, సన్నలకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు సైతం రైతుల బ్యాంకు ఖాతాలలో జమ అవుతున్నాయని వివరించారు. ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా అందరి సహకారంతో జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను సాఫీగా నిర్వహిస్తున్నామని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

# దేశరత్న అవార్డు స్వీకరించిన అలుక కిషన్




**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** ప్రముఖ సామాజిక కార్యకర్త, సాంఘిక సంక్షేమానికి చేసిన విశేష కృషికి అలుక కిషన్ కు ప్రతిష్టాత్మక దేశరత్న అవార్డుతో సత్కరించారు. న్యూఢిల్లీలో గురువారం జరిగిన దేశ్ రత్న అవార్డు, దిగ్గజ పరోపకారి రతన్ టాటా పేరు మీద దేశం యొక్క సామాజిక నిర్మాణానికి గణనీయమైన, శాశ్వతమైన కృషి చేసిన వ్యక్తులను సత్కరించింది. ఇందులో భాగంగా నిజామాబాద్ టీజీవో జిల్లా అధ్యక్షులు అలుక కిషన్ కు దేశ్ రత్న అవార్డును ప్రధానం చేశారు. సామాజిక న్యాయం, సమాజ అభ్యున్నతికి అంకితమైన కొత్త తరం మార్పుదారులను ప్రేరేపించేందుకు ఈ అవార్డు లక్ష్యమన్నారు. ఈ వేడుకలో అందించబడిన ఈ అవార్డు, సామాజిక కార్యరంగంలో భారతదేశం యొక్క అత్యున్నత గుర్తింపులలో ఒకటని, దివంగత గొప్ప సామాజిక కార్యకర్త రతన్ టాటా జీ జ్ఞాపకార్థం అందించబడిందన్నారు. ఈ సందర్భంగా అలుక కిషన్ మాట్లాడుతూ భారతదేశం యొక్క సామాజిక సవాళ్లను పరిష్కరించడంలో సమిష్టి చర్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ తన గురువులు, సహచరులు తాను పనిచేసిన సంఘాలకు కిషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు నాది మాత్రమే కాదని, జీవితాలను మార్చడంలో నాతో పాటు పనిచేసిన ప్రతి వ్యక్తికి చెందినది" అని ఆయన చెప్పారు. దేశ్ రత్న అవార్డు లభించడం సామాజిక మార్పులో భారతదేశం యొక్క ప్రముఖ స్వరంలో ఒకరిగా , అసంఖ్యాక పేద వర్గాలకు ఆశాజ్యోతిగా అతని స్థానాన్ని మరింత పటిష్టం చేసిందన్నారు.ఈ అవార్డు ప్రదానోత్సవానికి ప్రముఖ మంత్రులు,

## ఆన్లైన్ లో సర్వే వివరాల నమోదులో

# తప్పిదాలు చేయొద్దు

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల స్థితిగతులను విశ్లేషించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని

# అంకాపూర్ ను సందర్శించిన ఒడిశా ప్రజాప్రతినిధులు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా మండలంలోని అంకాపూర్ గ్రామాన్ని ఒడిశా రాష్ట్ర ప్రజాప్రతినిధులు శుక్రవారం సందర్శించారు. ఒడిశాకు చెందిన సర్పంచులు, జెడ్పిటీసీలు, మండల స్థాయి అధికారులు అంకాపూర్ గ్రామంలో సాగు చేస్తున్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతర పంటల సాగు నీటి యాజమాన్య పద్ధతులు, విత్తన శుద్ధి ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్మూర్ వ్యవసాయాధికారి హరికృష్ణ, ఎంపీవో శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి హారిక, భాజన్న, ఒడిశా ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



# ఆర్మూర్ పట్టణ సీఐ ను మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విజయ అగర్వాల్



**ప్రజాజ్యోతి ఆర్మూర్ ప్రతినిధి:**ఆర్మూర్ పట్టణ నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ గౌడ్ ను శుక్రవారం రోజున ఆర్మూర్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ అగర్వాల్ ఆధ్వర్యంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి , శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమం భాగంగా ఆర్మూర్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ అగర్వాల్ , యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ అగర్వాల్ , కిరణ్ అల్జాపూర్ , బత్తుల శ్రీనివాస్ గౌడ్ , మక్కల సాయినాథ్ ,బుయ్యు రాజు , ఆకుల ప్రశాంత్ ,సన్నీ తదితరులు పాల్గొనడం జరిగింది

## కమల్ షా బియాబాని దర్గాలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు

**ప్రజా జ్యోతి , నిజామాబాద్ బ్యూరో :** నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో గల హజ్రత్ కమల్ షా బియాబాని (ఆర్ఏ)లో ఉర్సు ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆల్ హజ్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ సజ్జద్ నషీన్ ఇంటి నుంచి మంగళవారం సాయంత్రం సందర్ చాదర్ తీసుకుని కంఠేశ్వర్ ప్రాంతంలో ఊరేగించారు. ఈ ఉత్సవాలు రెండు రోజుల పాటు కొనసాగుతాయి. ఈ ఊరేగింపులో దారి పొడవున భక్తులు దర్శించుకుని భక్తితో ప్రార్థనలలో మునిగారు. ఊరేగింపు తిరిగి రాత్రి దర్గాకు చేరుకుని సందల్ మాలి చేశారు. ఆ తర్వాత సమ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాకు చెందిన మహ్మద్ అబ్దుల్ ఖాదర్ వంశస్తుడు మహ్మద్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రతి యేటా ఈ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మహ్మద్ ఖాదర్ వంశస్తులు అందరూ కలిసి ఆల్ హజ్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ ను సజ్జద్ నషీన్ గా ప్రకటించారు. ఈ ఉత్సవాల్లో మహ్మద్ అబ్దుల్ అజీజ్,



ఖాజామొయినుద్దీన్, జహీర్ హైమద్ ఆలీ, ఎం.ఏ.ఆఫీజ్ , కె. మోయిజ్, ఎం.ఏ.ఖాదీర్, కె.నసీయొద్దీన్, సమీర్ హైమద్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ లో సర్వే వివరాల నమోదులో తప్పిదాలు చేయొద్దు

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల స్థితిగతులను విశ్లేషించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నందిపేట మండల పరిషత్ కార్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం సందర్శించి, ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఒక్కో దరఖాస్తు వివరాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేసేందుకు ఎంత సమయం పడుతోందని కలెక్టర్ ప్రశ్నించగా, సుమారు 15 నిమిషాల వ్యవధి అవుతోందని ఆపరేటర్లు తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్వైజర్ల లింక్ ను జతపరుస్తూ, వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని అన్నారు. నిబంధనలను పక్కాగా పాటిస్తూ, అన్ని వివరాలను ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ హితవు పలికారు. త్వరితగతిన



ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని, శిక్షణ సందర్భంగా సూచించిన అంశాలను తు.చ తప్పకుండా పాటించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆన్లైన్లో వివరాలు నమోదు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, సాంకేతికపరమైన సమస్యలు ఏవైనా ఉత్పన్నం అయితే, వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, స్థానిక అధికారులు ఉన్నారు.

## సామూహిక వివాహాలు జరిపించడం సంతోషంగా ఉంది

### నగర మాజీ మేయర్ ధర్మపురి సంజయ్



**ప్రజా జ్యోతి,నిజామాబాద్ బ్యూరో :** నిజామాబాద్ తొలి నగర మేయర్ ధర్మపురి సంజయ్ రెండు జంటలకు వివాహాలు జరిపించారు. తన 53 జన్మదిన వేడుకల సందర్భంగా తన నివాసం వద్ద శుక్రవారం వివాహలను ఘనంగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సామూహిక వివాహాలను జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. 2005వ సంవత్సరం ప్రారంభమైన సామూహిక వివాహాలు 2024వరకు సుమారు 130కి పైగా పెళ్లిళ్లను జరపడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ ఇక ముందు కూడా కొనసాగుతుందని తెలిపారు. ఐటిఐ కాలేజీ వద్ద నివాసం ఉన్న ప్రజలు సుమారు 30,40సంవత్సరాల అనుబంధం ఉండడంతో అక్కడున్న ప్రజలతోపాటు నాగారం ప్రాంత ప్రజలను కూడా కలుపుకొని వివాహాలను చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా జరిపే ఈ వేడుకలకు కొద్దిగా నిరాశ కలిగినప్పటికీ విజయవంతంగానే కొనసాగుతూ ముందుకు వెళ్లడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ పెళ్లిళ్ల ద్వారా ఈరోజు ప్రతి ఒక్కరిని కలుసుకోవడం బాగుందన్నారు. ఇందుకు సహకరించిన నిజామాబాద్ నగర ప్రజలు స్నేహితులు బంధువులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. పెళ్లిళ్లు చేసుకున్న దంపతులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. పెళ్లి బంధువులు అందరూ కలిసి ధర్మపురి సంజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్ కులకర్ణి,సాయిలు,ఆకుల చిన్న రాజేశ్వర్,ఫైనాన్సు రాము,వెంకట్,సాగర్,అనిల్,పెళ్లి పెద్దలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి పల్లకీసేవ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్ నగరంలోని నాందేవాడ లో భగవాన్ సత్యసాయి జయంతి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం సత్యసాయి చిత్రపటంతో పల్లకీ సేవ నిర్వహించారు. శనివారం ప్రశాంతి పతాకావిష్కరణ, అలంకరణ సేవ, వేద పఠనం, స్వామివారి సందేశం ఉంటుందని సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు తెలిపారు.

## మొరం రోడ్డు పనులు ప్రారంభం

**రెంజల్, నవంబర్ 22(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని



సాటాపూర్ గ్రామంలో గల పెద్దమ్మ గుడి నుండి పెద్దవాగు వరకు మొరం రోడ్డు పనులను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాయకులు ఈ రోడ్డును వేయిస్తామని చెప్పారే కానీ ఎవ్వరు కూడా దీన్ని ఏనాడు ముట్టుకున్న పాపాన పోలేదని ఈ సందర్భంగా తెలియజేశారు. కానీ మన స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారు రైతులు తమ పొలాలకు వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని గమనించి మొరం రోడ్డును సాంక్షన్ చేయించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామానికి మొరం రోడ్డు వేయిస్తున్న సందర్భంగా గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జావిదొద్దీన్,ఓబీసీ సెల్ మండలాధ్యక్షుడు నితిన్, హాజీఖాన్, సొసైటీ డైరెక్టర్ సాయిలు, చేంద్రశేఖర్,భూమేష్, సాయిలు,నారాయణ, అనిల్, రాకేష్,లక్ష్మణ్, గంగాధర్,పోశెట్టి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ డివిజన్లో 93 శాతం సర్వే పూర్తి



**ప్రజాజ్యోతి బోధన్ ప్రతినిధి:** కులగణన సర్వేను వేగంగా పూర్తి చేసేందుకు ప్రజలు సహకరించాలని సబ్ కలెక్టర్ వికాస్ మహతో కోరారు. బోధన్ డివిజన్లో ఇప్పటి వరకు 93 శాతం సర్వే పూర్తయిందని తెలిపారు. మిగతా సర్వేను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. డివిజన్లో గురువారం నుంచి డాటా ఎంట్రీ ప్రారంభించామని తెలిపారు. ఇందుకోసం డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటికే శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు.

## ఎల్ ఓ సి అందజేత



**ప్రజాజ్యోతి ఆర్మూర్ ప్రతినిధి:**మండలంలోని కోమన్ పల్లి చెందిన ముత్తెన్న అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన సీఎం సహాయ నిధి నుంచి రూ.95వేల ఎల్వోసీ మంజూరు చేయించారు. ఎల్వోసీని శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ఈనెల 24, 25న సిపిఎం పార్టీ కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి.

### - జిల్లా కార్యదర్శి రమేష్ బాబు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఈ నెల 24 మరియు 25వ తేదీల్లో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తలకు రెండు రోజులపాటు రాజకీయ శిక్షణ తరగతులు జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి ఏ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులను బోధించటానికి రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కేంద్రం నుండి బుర్రి ప్రసాద్, బండారు రవికుమార్, మరియు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ హాజరవుతున్నారని. ఈ శిక్షణ తరగతులలో పార్టీ మౌలిక సూత్రాలను, రాజకీయ విధానాన్ని, పార్టీ కార్యకర్తల కర్తవ్యాలను బోధించడం జరుగుతుందని సదనుగుణంగా పార్టీ కార్యకర్తల్లో రాజకీయ నిబద్ధత పెరిగి మరింత చురుకుగా పని చేయటానికి వీలవుతుందని. అందువల్ల పార్టీ కార్యకర్తలు తప్పనిసరిగా ఈ రాజకీయ శిక్షణ తరగతులకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్లాసుల తదనంతరం తదనంతరం ఏరియాల వారిగా పార్టీ సభ్యులకు మరొక దఫ్ఫాలో నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.

## తెలంగాణ యూనివర్సిటి లోనే ఇంజనీరింగ్ కాలేజ్ క్యాంపస్ ను ఏర్పాటు చేయాలి

### వీసీని కలిసిన ఎం ఆర్ పి ఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**తెలంగాణ యూనివర్సిటీని అకాడమిక్ అంశాలను గాడిలో పెట్టాలని ఎంఆర్ పిఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు తెలంగాణ యూనివర్సిటీ వీసీ ప్రొ. యాదగిరి రావును కోరారు. శుక్రవారం ఎంఆర్ పిఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు తెయూలో వీసీ ప్రొ. యాదగిరి రావును మర్మదాపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎంఆర్ పిఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ మిగిలిపోయిన సీట్ల కోసం స్పాట్ కౌన్సెలింగ్ పెట్టీ భర్తీ చేయాలని, బాలికల హాస్టల్ మరొకటి నిర్మించాలని, ప్లేస్ మెంట్ ను సక్రమంగా నడపాలని కోరారు. తెయూలో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయాలని, అలాగే సారంగపూర్ బిఇడి కాలేజీ మీద దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షులు దినేష్ మాదిగ, సైమన్, పాల్, నవీన్ మాదిగ, నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ భూములను రక్షించండి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ రూరల్:** కబ్జాకు గురైన తెలంగాణ యూనివర్సిటీ భూములను రక్షించాలని పీడీఎస్ యూ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. వర్సిటీ ఏర్పాటు చేసిన సమయంలో 574 ఎకరాల భూములను అప్పటి ప్రభుత్వం కేటాయించిందన్నారు. అయితే 54 ఎకరాల భూమిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పుడు రికార్డులతో కాజేయాలని ప్రయత్నించారని వివరించారు. వ్యాపారులు కోర్టుకు వెళ్తే తెలంగాణ యూనివర్సిటీకి అనుకూలంగా తీర్పు వచ్చిందని గుర్తు చేశారు. భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కబ్జాదారుల నుంచి కాపాడి వర్సిటీకి అప్పగించాలని కోరారు. అలాగే చుట్టూ ప్రహరీగోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తరుణ్, మహేశ్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ నవీపేట మండల చైర్మన్ గా డి,రాకేష్ నియామకం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడిగా డి రాకేష్ ను నియమించడం జరిగింది. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ గారి ఆదేశానుసారం, ఉత్తర తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ చైర్మన్ డాక్టర్ సాప పండరి నవిపేట మండల చైర్మన్ గా డి రాకేష్ ని ఎంపిక పెంచుకోవడం జరిగింది. ఇకపై బాల్యవివాహాలను అరికట్టడం, బాల కార్మిక వ్యవస్థను అరికట్టడం, భూ కబ్జాలను అరికట్టడం, బాలల హక్కుల గురించి, మానవ హక్కుల పరిరక్షణ గురించి, బడుగు బలహీన వర్గాల ప్రజల సామాజిక న్యాయం కోసం, రాజకీయ, సామాజిక, విద్య,వైద్య, అన్యాయ, అక్రమాల విషయాలలో ప్రశ్నించే గొంతుకగా రాకేష్ పని చేయాలని తెలిపి ఐడి కార్డును, అనుమతి పత్రమును గ్రామ యువకుల సమక్షంలో అందించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపీటీసీ నవీన్ రాజ్, కాంతం రెడ్డి, భరత్, నవీన్, సాయి తేజ, మోహిష్, రుషి, ఆదిత్య, చందు, ఇబ్రహీం పలువురు గ్రామ యువకులు పాల్గొన్నారు



# సర్వే వివరాలు ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చెయ్యాలి ఎంపీడీఓ, యంఆర్వో



**రెంజల్, నవంబర్ 22(ప్రజాజ్యోతి ):** ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల స్థితిగతులను విశ్లేషించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఇంచార్జి ఎంపీడీఓ శ్రీనివాస్ సూచించారు. రెంజల్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో శుక్రవారం సందర్శించి, ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్లైన్లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఒక్కో దరఖాస్తు వివరాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేసేందుకు ఎంత సమయం పడుతోందని ప్రశ్నించగా, సుమారు 15 నిమిషాల వ్యవధి అవుతోందని ఆపరేటర్లు తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్వైజర్ల లింక్ ను జతపరుస్తూ, వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నామని అన్నారు. నిబంధనలను పక్కాగా పాటిస్తూ, అన్ని వివరాలను ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని యంఆర్వో శ్రావణ్ కుమార్ హితవు పలికారు. త్వరితగతిన ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని, శిక్షణ సందర్భంగా సూచించిన అంశాలను తు.చ తప్పకుండా పాటించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆన్లైన్లో వివరాలు నమోదు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, సాంకేతికపరమైన సమస్యలు ఏవైనా ఉత్పన్నం అయితే, వెంటనే అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ఐ రవి కుమార్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు క్షిరాభిషేకం.

**రెంజల్, నవంబర్ 22(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు రెంజల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో క్షిరాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం క్వింటలు సన్నం వరి ధాన్యానికి బోనస్ 500రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా రైతులు ఆనందంతో ఎమ్మెల్యే మరియు సీఎం చిత్రపటలకు క్షిరభిషేకం చేసి హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను అమలుచెయ్యడంలో కొంచెం సమయం పట్టచ్చేమో కానీ అమలు చెయ్యడం మాత్రం పక్క అని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ జావిదోద్దీన్,సొసైటీ చైర్మన్ మోహినూద్దిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య,కాంగ్రెస్ మండల నాయకులు నితిన్, హాజీఖాన్,సాయి



రెడ్డి, ధనుంజయ్, సాయి బాబా గౌడ్, రవి, శంషాద్దిన్, కార్తీక్, కిరణ్,సాయిలు,రాకేష్ వెంకట్, వేణు, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## దంత పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**
నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని మైలారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని ప్రముఖ శీను నాయక్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలోని సుమారు 200 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి దంత సంరక్షణ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డెంటల్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జడ్జీలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన"బార్"



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, నిజామాబాద్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు లకు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలోని న్యాయవాదుల బృందం వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.నిజామాబాద్ జిల్లాకోర్టు ప్రాంగణంలోని జడ్జిల చాంబర్లలో కలిసి పూలమాలలు, స్వీట్స్ అందజేసి చిరకాలం చిరంజీవులుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.బార్ అండ్ బెంచ్ మధ్య చాలా మంచి సమన్వయం ఉన్నదని అది భవిష్యత్ కాలంలో కొనసాగి కక్షిదారులకు న్యాయసేవలు మరింత విస్తరించాలని జగన్ ఆశించారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంచిపేరు ఉన్నదని,న్యాయవాద సమాజం సహకారంతో కక్షిదారులకు చట్టసం బందిత విషయాలలో ఎలాంటి సమస్యలు లేవని జిల్లాజడ్జి సునీత, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు అన్నారు. నిజామాబాద్ బార్ అనే కుటుంబ సభ్యుల మధ్య మేము ఇమిడి పోయి ప్రజలకు న్యాయవ్యవస్థ పనితీరును విస్తరించుకున్నామని వారు తెలిపారు జగన్ వెంట చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్,బార్ ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,లైబ్రరీ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్,న్యాయవాదులు ఆర్.ఎస్.ఎల్ గౌడ్,ఆశా నారాయణ, వినయ్ కుమార్,బిట్ల రవి, చిన్య నాయక్,అపూర్వ, ఉదయ కృష్ణ, ప్రమోద్, శుభం,చుక్కబొట్ల రాజు,కేశవరావు తదితరులు ఉన్నారు.



# వీరి దోస్తీ భారత్‌కు మేలు చేసేనా?

**డోనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన నాయకుడు మాత్రమే. ఆయన అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టేందుకు ఇంకా ఏడు వారాల వ్యవధి ఉంది. అయితేనేం, ప్రపంచవ్యాప్తంగా ప్రతి చోటా విద్యావంతుల మాటా మంతీ, సామాన్యుల పిచ్చా పాటీ అంతా ఆయన గురించే సుమా! మరీ ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ రెండో రాకడ ప్రపంచం మీద, నిర్దిష్ట దేశం మీద, ఇంకా చెప్పాలంటే మీ పట్టణం మీద, మీ సొంత ఉద్యోగం మీద, మన జీవితాలతో సంబంధమున్న ప్రతి వ్యవహారం మీద ఎలాంటి ప్రభావం చూపనున్నదనేదే అందరి ఉత్కంఠ.అమెరికా అధ్యక్ష ఎన్నికల ముందు, ఎన్నికల తరువాత మార్కెట్ సూచీలు అధో ముఖంలో ఉన్నాయి. నవంబర్ 5న సెన్సెక్స్ 78, 782 పాయింట్లకు** ఎగబాకింది. రూపాయి డాలర్ మారకం రేటు రూ.84.11. ఈ వ్యాసాన్ని నేను రాస్తుండగా, సెన్సెక్స్ శుక్రవారం నాడు 77,156 పాయింట్లకు ఎగబాకింది. రూపాయి డాలర్ మారకం రేటు రూ.84.50.ఆర్థిక వ్యవహారాలలో డోనాల్డ్ ట్రంప్ ప్రధాన విశ్వాసాలు ఏమిటో చూద్దాం. ఆయన ఒక వ్యాపారవాది. అధిక సుంకాలు మాత్రమే అమెరికా ప్రయోజనాలను కాపాడగలుగుతాయని గట్టిగా నమ్మే వాణిజ్య దక్షుడు. దిగుమతి చేసుకునే సరుకులపై, ముఖ్యంగా చైనా ఉత్పత్తులపై గరిష్ఠ సుంకాలు విధిస్తానని ఆయన పదే పదే హెచ్చరించారు. అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ పాలనలో చైనాతో అమెరికా వాణిజ్య లోటు: 2021లో 352 బిలియన్ డాలర్లుబీ 2022లో 382 బిలియన్ డాలర్లు, 2023లో 279 బిలియన్ డాలర్లు, 2024 (సెప్టెంబర్ వరకు)లో 217 బిలియన్ డాలర్లు. అమెరికాలోని సంపన్న వర్గాల వారికి చైనా సరుకులు, వస్త్రోత్పత్తులు, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, యంత్రాలు మొదలైనవి అవసరం. మరి రాబోయే ట్రంప్ ప్రభుత్వం చైనా నుంచి దిగుమతులపై అధిక సుంకాలు విధిస్తే అమెరికన్ పరిశ్రమలు, వినియోగదారులకు ఖర్చులు పెరుగుతాయి. ద్రవ్యోల్బణం పెరుగుతుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ విధాన వడ్డీ రేటు (మన ఆర్బీఐ విధించే రెపో రేటు లాంటిది)ను పెంచుతుంది. అమెరికా నిర్ణయాలు ఏవైనా చైనా తన కార్మిక శ్రేణుల ఉద్యోగాలను నిలబెట్టేందుకు సరుకుల ఉత్పత్తిని కొనసాగిస్తుంది. అమెరికా అధిక సుంకాల కారణంగా చైనా తన ఉత్పత్తులను ఇతర దేశాలకు తక్కువ ధరకు ఎగుమతి చేయడం అనివార్యమవుతుంది. మన ప్రభుత్వం ఇప్పటికే దేశంలోకి చైనా ఉత్పత్తుల వెల్లువను నిరోధించేందుకు రెండుసార్లు గరిష్ఠ స్థాయిలో యాన్టీ డంపింగ్ సుంకాలను విధించింది. చర్యకు ప్రతి చర్య ఉంటుంది కదా. అమెరికా అధిక సుంకాలకు దీటుగా చైనా, ఇతర దేశాలు కూడా గరిష్ఠ సుంకాలు తప్పక విధిస్తాయి. ఇది ప్రపంచ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపడం ఖాయం.

ద్రవ్యలోటును అదుపు చేయడం గురించి భారత్ తదితర దేశాలలో హైరానా పడినంతగా అమెరికాలో ఎవరూ ఆందోళన చెందరు. కారణమేమిటి? అమెరికా తన ద్రవ్యలోటును సులభంగా భర్తీ చేసుకోగలుగుతుంది. చైనాతో సహా పలు దేశాలు అమెరికా ట్రెజరీ బాండ్స్ (అమెరికా ప్రభుత్వం జారీ చేసే కోశాగార పత్రాలు) కొనుగోలు చేస్తుండడం వల్ల అమెరికాకు అవసరమైన నిధులు సమృద్ధిగా లభిస్తాయి. అమెరికా జాతీయ రుణం (21,000 బిలియన్ డాలర్లు)లో చైనాకు 1170 బిలియన్ డాలర్లపై చైనాకు స్వామ్యం ఉన్నది. అమెరికా ద్రవ్యలోటు పెరిగితే ద్రవ్యోల్బణం కూడా అధికమవుతుంది. పర్యవసానంగా అధిక వడ్డీ రేట్లు పెట్టుబడి ప్రవాహాన్ని వెనక్కి మళ్లిస్తుంది. భారత్ లాంటి అభివృద్ధి చెందిన దేశాల నుంచి పెట్టుబడులు తరలిపోతాయి. శక్తిమంతమైన డాలర్‌తో, రూపాయి విలువ పడిపోతుంది.అమెరికా నుంచి తరలిపోయిన ఫ్యాక్టరీలను వెనక్కి తీసుకువస్తానని డోనాల్డ్ ట్రంప్ వాగ్దానం చేశారు. అమెరికన్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను అమెరికాలోనే నెలకొల్పేందుకై ఆయన పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇచ్చే అవకాశం ఎంతైనా ఉన్నది. ఇది జరిగినప్పుడు అమెరికాకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మందగిస్తాయి. అయినా అమెరికన్ కంపెనీలు తమ ఫ్యాక్టరీలను విదేశాలలోనే




ఉంచడం జరిగితే సాంకేతికతల ఎగుమతిపై ఆంక్షలు విధించేందుకు ట్రంప్ వెనుకాడరు. ట్రంప్ తన మొదటి పాలనా కాలంలో అమెరికా సరుకులపై భారత్ అధిక సుంకాలు విధిస్తుందని, 'కరెన్సీ మేనిప్యులేటర్ (రూపాయి విలువను కృత్రిమంగా తగ్గించేందుకు ద్రవ్య విధానాన్ని ఉపయోగించుకునే దేశం)గా వ్యవహరిస్తుందని ఆరోపించారు. మరి డోనాల్డ్ ట్రంప్%-%నరేంద్ర మోదీ మధ్య 'దోస్తీ' ఇప్పుడు భారత్ పట్ల ట్రంప్ తన నిక్కచ్చి వైఖరిని సడలించేందుకు తోడ్పడుతుందా లేదా అనేది ఒక చర్చించాల్సిన ప్రశ్న.

మరొక విషమ సమస్య అక్రమ వలసలు. అమెరికా సమాజంలోని నిరుద్యోగిత, పెచ్చరిల్లుతున్న నేరాలు, మాదక ద్రవ్యాలు మొదలైన సమస్యలు అన్నిటికీ అక్రమ వలసలే కారణమని ట్రంప్ నిందిస్తున్నారు. అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి 100 రోజుల్లో పది లక్షల మంది అక్రమ వలసదారులను బలవంతంగా వెనక్కి పంపించివేస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. చట్టవిరుద్ధంగా అమెరికాలో ఉంటున్న విదేశీయులను వెనక్కి పంపించే బాధ్యతను, వలసలను తీవ్రంగా వ్యతిరేకించే టామ్ హొమాన్‌కు అప్పగించారు. ఎంత మంది భారతీయులను భారత్‌కు పంపించివేస్తారనేది ఇంకా కచ్చితంగా తెలియదు. ఎంతో కొంత మందిని తప్పక బహిష్కరిస్తారు. అయితే ఆ చర్య భారత్%-%అమెరికా సంబంధాలను ఏదో ఒక మేరకు ప్రతి కూలంగా ప్రభావితం చేయడం ఖాయం. హెచ్ 1 బి1 వీసాల నిబంధనలను ట్రంప్ మరింత కఠినతరం చేసే అవకాశమున్నది. మెరుగైన వృత్తి నిపుణులయిన భారతీయులు మరింతగా అమెరికాకు రావాలని అంతిమంగా అమెరికా పౌరులు కావాలని అమెరికన్ విశ్వవిద్యాలయాలు, ఆరోగ్య భద్రతా వ్యవస్థలు ప్రగాఢంగా కోరుకుంటున్నాయి. అయినా ట్రంప్ తన విధానాలకు దృఢంగా కట్టుబడి ఉంటే, అలాగే అమెరికా యాజమాన్యాలు కూడా భారతీయ వృత్తి నిపుణులను స్వాగతించాలన్న దృఢ వైఖరిని కొనసాగిస్తే ఒక ప్రబల ప్రతిబంధకాన్ని ఒక మహాశక్తి ఎదుర్కోవడమే అవుతుంది.చమురు, ఔషధోత్పత్తి రంగాలపై ట్రంప్ పాలన పెను ప్రభావాన్ని చూపడం ఖాయం. ఇంధన మంత్రిగా క్రిస్ రైట్‌ను ట్రంప్ ప్రతిపాదించారు. చమురు, సహజ వాయువు నిక్షేపాలను మరింతగా వినియోగించుకోవాలని రైట్ కోరుతున్నాడు. వాతావరణ మార్పు సంక్షోభం అనేది ఒక మిథ్య అని ఆయన ఎప్పుడో కొట్టిపారేశాడు. అజర్ బైజాన్‌లోని బాకు నగరంలో జరుగుతున్న కాప్ చర్చలు విఫలం కాకపోవచ్చు కానీ వాటిలో గణనీయమైన పురోగతి ఉండక పోవచ్చు. భూతాపాన్ని తగ్గించి తీరాలని, అయితే ఆ లక్ష్య సాధన నెమ్మదిగా జరగాలన్నదే భారత్ వైఖరి. బహుశా అంతిమంగా ఇదే జరగవచ్చు.


ఫార్మాస్యూటికల్ రంగానికి వస్తే ట్రంప్ రాకతో నియంత్రణల సడలింపు, ధరల పెరుగుదలకు అవకాశాలు కన్పించడంతో ఫార్మా స్టాక్‌ల ధర బాగా పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఔషధాల ధరలు పెరుగుతాయి. ఆరోగ్య భద్రత సదుపాయాలు అందరికీ కల్పించే ప్రయత్నాలకు తీవ్ర విఘాత మేర్పడుతుంది.

## నగరంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ పర్యటన



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 50వ డివిజన్ శివాజీ నగర్ లో శుక్రవారం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో కాలనీవాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా డ్రైనేజీ సరిగ్గా లేని కారణంగా మురికి నీరు ఇళ్ల ముందు చేరుతున్నట్లు స్థానికులు తెలిపారు. కొత్త పైప్ లైన్, సీసీ డ్రైనేజీ నిర్మించాలని కార్పొరేటర్ కోరారు. కార్పొరేటర్ బట్టు రాఘవేందర్తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్లు మహిపాల్, మున్సిపల్ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ పై గుంతను పూడ్చిన సీపీఎం నేత



**ప్రజాజ్యోతి ఆర్మూర్ ప్రతినిధి:** ఆర్మూర్ ఆర్టీసీ బస్టాండ్ ఎదుట జాతీయ రహదారిపై భారీ గుంత ఏర్పడింది. ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటు మున్సిపల్.. అటు ఆర్ అండ్ బీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఉదయం నడక సాగించే సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య గమనించారు. శుక్రవారం ఉదయం సంచిలో కంకరను తీసుకొచ్చి గుంతను పూడ్చి వేశారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి పట్టణంలో రోడ్లపై ఏర్పడ గుంతలను పూడ్చాలని కోరారు.

## లక్ష్మీ నరసింహస్వామి ఆలయ హుండీ లెక్కింపు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శుక్రవారం . . 14,85,752 ఆదాయం, అలాగే అన్నసత్రం హుండీ ?, 5.6,06,315 2, 13.5 గ్రాముల మిశ్రమ బంగారం, 670 మి.మీ మిశ్రమ వెండి ఆదాయం సమకూరిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది చిన్నయ్య, సతీష్, బాలయ్య, నంబి వంశస్తులు పార్థసారథి, విజయ్, వాసు, సేవకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాల పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు సునీల్ కుమార్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలంలోని పలు భాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. ఇందులో భాగంగా మండలంలోని కోనసముందర్ గ్రామానికి చెందిన భూమేశ్వర్ కువైట్ లో చనిపోవడంగా వారి కుటుంబాన్ని పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. బషీరాబాద్ గ్రామానికి చెందిన మారంపల్లి ఆశన్న పెరాలసిస్ వ్యాధితో బారిన పడగా ఆయనను పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన రాకేష్ గౌడ్ వాళ్ల నాన్న లింగ గౌడ్ కు గుండె ఆపరేషన్ జరగగా ఆయనను పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు. హాసకొత్తూరు గ్రామానికి చెందిన బద్దం రవి వాళ్ళ నాన్నమ్మ బద్దం లింగు చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన ఏనుగు మోహన్, ఏనుగు రాజేశ్వర్ వాళ్ళ నాన్న ఏనుగు రాములు చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఉపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి ఆవారి రమేష్ కుమారుడు భువన్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో మండల పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు